సంక్షేమ పథకాలతో వైఎస్సార్ ప్రజల గుండెల్లో సజీవం

- ఘనంగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి
- వైఎస్సార్ సేవలను గుర్తు చేసుకున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


గాలివీడు: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు


లక్కిరెడ్డిపల్లె: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా నాయకుల నివాళి


సంబేపల్లె మండల కేంద్రంలో విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో..


చిన్నమండెం: వైఎస్ఆర్ విగ్రహం వద్ద నాయకుల నివాళి

నందలూరు : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా నందలూరు బస్టాండు కూడలిలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద మంగళవారం ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ సిద్దవరం గోపిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసి చిరస్థాయిగా నిలిచిన ప్రియతమ నాయకుడు.. తెలుగు వారి ఆత్మబంధువు వైఎస్ఆర్ అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను పేదలకు వరంగా అందజేసిన గొప్ప మహనీయుడు, పేద ప్రజల ప్రాణాలకు తన ప్రాణం అడ్డు వేసి 108 వాహనం ద్వారా అత్యవసర వైద్యసేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకులు భూమన శివశంకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ అనుదీప్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పల్లె మాధవి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు గొబ్బిళ్ల త్రినాథ్, సోమిశెట్టి ప్రభాకర్, ఆకేపాటి జగదీశ్వర్‌రెడ్డి, గుండు మల్లికార్జునరెడ్డి, అక్కిరెడ్డి మోహన్‌రెడ్డి, పెనుబాల నాగసుబ్బయ్య, కాకి చంద్ర, మోడపోతుల సుధాకర్, నందలూరు ఉపసర్పంచ్ ఇబ్బు, హస్తవరం సుబ్బరామిరెడ్డి, చొప్ప నరసింహారెడ్డి, రమేష్‌రెడ్డి, గంగినాయుడు, బూసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, మధుయాదవ్, షావలీ, మహబూబ్‌బాషా, మధురాజు, నాగేశ్వర్‌రెడ్డి, ముమ్మడిశెట్టి సుధాకర్, పుత్తాశంకర్, స్వామి ఎలుమలై, బ్యాంకు నారాయణ, ఎముక దుర్గయ్య, విజయుడు, పొదిలి దేవి తదితరులు పాల్గొన్నారు.

పేదల గుండెల్లో వైఎస్సార్ పదిలం

రాజంపేట టౌన్ : పేదల గుండెల్లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్థానం పదిలమని మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి సూచనల మేరకు పోలా ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పాతబస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్‌లలో వైఎస్సార్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పథకాలతో రెండు తెలుగు రాష్ట్రాల్లో పేదరికం గణనీయంగా తగ్గుముఖం పట్టిందన్నారు. రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాల వల్లే ఇప్పటికీ పేదలకు ఉచితంగా విద్య, వైద్యం, రైతులకు ఉచిత కరెంటు వంటివి అందుతున్నాయని తెలిపారు. తొలుత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు గజమాలలతో నివాళి అర్పించారు. కార్యక్రమంలో కాకతీయ విద్యాసంస్థల అధినేత పోలా వెంకటరమణారెడ్డి, ఎంపీపీ ఆర్వెళ్ల రమణమ్మ, కౌన్సిలర్ సనిశెట్టి నవీన్‌కుమార్, అబ్దుల్ మునాఫ్, వైఎస్సార్‌సీపీ వివిధ విభాగాల కన్వీనర్లు జెనుగు కృష్ణారావుయాదవ్, డి.భాస్కర్‌రాజు, వడ్డే రమణ, కటారు సుబ్బరామిరెడ్డి, పాపినేని విశ్వనాథరెడ్డి, మిర్యాల సురేఖ, పోలి రఘునాథరెడ్డి, దండు గోపి, జాహిద్ అలీ, చిట్వేలి జ్యోతికృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సుండుపల్లెలో..

సుండుపల్లె : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ రామస్వామిరెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇస్మాయిల్, రెహమాన్‌ఖాన్, చంద్రానాయక్, రహీంబాషా, ఎంపీటీసీ నసీమాభాను, బెరిపల్లి రఫీక్, లగిశెట్టి శంకర, సల్మాన్, బాబురెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చిన్నమండెంలో..

చిన్నమండెం : మండలంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దేవనాథరెడ్డిల పిలుపు మేరకు ఘనంగా నిర్వహించినట్లు వైఎస్ఆర్‌సీపీ మండల అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కార్యకర్తలకు స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకులు బాబురెడ్డి, తిమ్మారెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఏజాజ్ అలీఖాన్, గౌస్, మండల జేసీఎస్ కన్వీనర్ చుక్కా అంజనప్ప, కోఆప్షన్ మెంబర్ గౌస్‌సాబ్, మాజీ సర్పంచ్ సలీమ్, ఎంపీటీసీలు రమేష్, రెడ్డప్ప, శ్యామ్, రమణ, గంగులు, సర్పంచులు లోకేశ్వరరెడ్డి, లక్ష్మిరెడ్డి, సుధాకర్, అఫ్రోజ్, వైఎస్ఆర్‌సీపీ నాయకులు సలీమ్, ఖదీర్, సజాద్, సిగతుల్లా, ఏకా, సుదర్శన్‌బాబు, గురివిరెడ్డి, శేషారెడ్డి, జయశంకర్‌రెడ్డి, జేసీబీ శేఖర్, చంద్రపాల్‌రెడ్డి, అంజి రాయుడు, జాహిర్, రాఘవ, లోకేష్, సురేంద్రరెడ్డి, వేణుగోపాల్‌నాయుడు, రామాంజులురెడ్డి, సీతాపతిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, శివారెడ్డి, రెడ్డిబాబు, రామచంద్ర, రామమోహన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, ఖాజామొహిద్దీన్, మల్లి, వెంకటేశ్వర్లు, పవన్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బాటలో పయనిద్దాం

గాలివీడు : ప్రతి ఒక్కరూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ బాటలో పయనించి వైఎస్సార్ సీపీని బలోపేతం చేసుకుంటూ ప్రజా సమస్యలపైన స్పందించాలని పార్టీ కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషణ్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు ఖాదర్ మొహిద్దీన్ అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా బస్టాండ్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి పండ్లు, బ్రెడ్లు పంచిపెట్టారు. మండల వ్యాప్తంగా వాడవాడలా వైఎస్సార్సీపీ శ్రేణులు పండుగ వాతావరణంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండి చిన్నరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రమేష్ రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్సీపీ నాయకులు, అనుబంధ సంఘాల విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర

లక్కిరెడ్డిపల్లి : పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి అన్నారు. వైఎస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక మూడురోడ్ల కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి గజమాలలు వేసి నివాళులు అర్పించి జోహార్ వైఎస్సార్, వైఎస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ వైఎస్సార్‌ను స్మరించుకున్నారు. అనంతరం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108, 104, ఇళ్ల పంపిణీ, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు లక్షలాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సమరసింహారెడ్డి, సుబ్బరాయుడు, సర్పంచ్‌లు, వెంకటనారాయణ రెడ్డి, సిద్దక నాగిరెడ్డి, గడ్డం కళ్యాణి, ప్రభాకర్ రెడ్డి, కాలాడి జనార్దన్ రెడ్డి, రమణయ్య, చెంద్రాయుడు, ఉప సర్పంచ్‌లు సంజీవరెడ్డి, రాజుబాబు, చిన్నప్ప, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి, లక్ష్మీనారాయణ, జగన్‌మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, సుబ్బరామరాజు, సర్పంచ్ దుర్గయ్య, మైనార్టీ నాయకులు చాన్ బాషా, జాకీర్, బాబ్‌జాన్, సాహెబ్, ఇర్షాద్, తన్వి, వెంకటరమణ, నరసింహులు, ప్రసాద్ రెడ్డి, సుదర్శన్ రాజు, గంగయ్య, ఓబులేశు, సుబ్బయ్య, సాయి, హరినాథ, రఘునాథ, నాగరాజు, రమణయ్య, విజయ్, శివనారాయణ, ఓబయ్య, ఓబులేసు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మరుపురాని మహానేత వైఎస్ఆర్

సంబేపల్లి : మరుపురాని మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కన్వీనర్ ఉదయకుమార్‌రెడ్డి, నాయకులు వి.విప్రతాప్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, సంబేపల్లె సర్పంచ్ రామచంద్ర, వి.వి.రమణారెడ్డిలతో కలిసి సంబేపల్లె మండల కేంద్రంలో జరిగిన వైఎస్ఆర్ వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రదాతగా నిలిచాడన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణనాయక్, ప్రతాప్‌రెడ్డి, పాల వెంకటరమణ, అశోక్‌రెడ్డి, అన్నారెడ్డి, నరేష్, సుధీర్‌రెడ్డి, మురళీరెడ్డి, యువరాజ్‌నాయుడు, రవీంద్రనాయుడు, శివయ్య, వినోద్, షమీర్, జాకీర్, అయూబ్‌ఖాన్, సయ్యద్‌బాషా, శివారెడ్డి, బసిరెడ్డి, రమణ, పండూ, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కోసం దిగివచ్చిన దేవుడు వైఎస్సార్ – మాజీ ఎమ్మెల్యే కొరముట్ల

రైల్వేకోడూరు అర్బన్ : రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీల వర్గాల సంక్షేమం కోసం దిగివచ్చిన దేవుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని, ఆయన ప్రవేశపెట్టిన పథకాలు దేశవ్యాప్తంగా నేటికీ ప్రతి ఒక్కరూ అమలు చేస్తున్నారని వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మంగళవారం పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి మహానేత డాక్టర్ వైఎస్సార్ 16 వర్ధంతిని పార్టీ కార్యాలయంలో, పట్టణంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రజానాయకుడుగా రైతులు, పేదల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చి ప్రవేశపెట్టి అమలు చేసిన పథకాలతో పేదల హృదయాలలో నిలిచిపోయాలని తెలిపారు. కేవలం 6 సంవత్సరాలు ప్రజలకు సువర్ణ పాలన అందించి సంక్షేమ పథకాలతో దేశంలోనే చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, సీహెచ్ రమేష్, అన్వర్‌బాషా, ముజీబ్, కొరెడ్డి సిద్దయ్య, నందబాల, రౌఫ్, సుబ్బరామరాజు, వెంకటరెడ్డి, విజయ్‌కుమారెడ్డి, బండారు మల్లికార్జున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి గుండెల్లో వైఎస్సార్‌పై అభిమానం

ఓబులవారిపల్లె : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు టంగుటూరి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిన్నఓరంపాడు అడ్డరోడ్డు నందు వైఎస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు టంగుటూరి కృష్ణారెడ్డి, సర్పంచ్ జైపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ గూడూరు గౌరీశంకర్ రాజు, రాయలసీమ జోన్ బూత్ కమిటీల అధ్యక్షులు తల్లెం భరత్‌కుమార్ రెడ్డి, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ మాజీ డైరెక్టర్ సుంకేసుల రఫీ, ఎంపీటీసీ దుర్గా ప్రసాద్, కో-ఆప్షన్ మెంబర్ షేక్ మౌలానా, నాయకులు సి.సుదర్శ్ రెడ్డి, ఎం.సుకుమార్, రెడ్డయ్య, ప్రతాప్, దేసయ్య, సుబ్బరాయుడు, గల్లా శ్రీనివాసులు, గోపి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ పాలన స్వర్ణయుగం

చిట్వేలి : మండల కేంద్రమైన చిట్వేలిలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సర్కిల్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్సార్ ప్రజలకు చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఆయన పాలన స్వర్ణయుగాన్ని తలపించిందని కొనియాడారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, ఎల్‌వీ మోహన్ రెడ్డి, రమణారెడ్డి, సర్పంచ్‌లు ప్రభాకర్, చంద్రశేఖర్ రాజు, బాల నరసింహులు, ఈశ్వరయ్య, వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగం లక్ష్మీకర్, పిచ్చిరెడ్డి, పోతయ్య, రవీంద్ర, సుబ్బరాయుడు, రాముడు, పద్మాకర్, పెంచలయ్య, కనకరాజు, హజరత్ రెడ్డి, నవీన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెనగలూరులో ఘన నివాళి

పెనగలూరు : మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ 16వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ మాజీ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంటు విజయ్ రెడ్డిల ఆదేశాల మేరకు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, జోహార్ వైఎస్సార్, వైఎస్సార్ అమర్ హై అంటూ నినదించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గుండ్లూరు శివకుమార్ రెడ్డి, సిద్దవరం శ్రీనివాసులు రెడ్డి, సానారెడ్డి, నరసింహారెడ్డి, నాగసుబ్బారెడ్డి, సాతుపల్లి వెంకటేశు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎర్రి నరసింహులు, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల రారాజు.. రాజన్న

ఒంటిమిట్ట : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సంక్షేమ పథకాలను అందించి, నిరుపేదల ఆర్థిక స్థితిగతులను మార్చిన రారాజు మన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని మండల నాయకులు గుర్తుచేసుకున్నారు. మంగళవారం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు టక్కోలు శివారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి పూలమాల వేసి, రాజన్న చేసిన సంక్షేమ పాలన గురించి స్మరించుకుని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ మెంబర్ రఫీ, ఎంపీటీసీ ముమ్మడి నారాయణరెడ్డి, నాయకులు మేకపాటి నందకిశోర్ రెడ్డి, తేలూరు శేషారెడ్డి, ఆకేపాటి శివారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, లంకా రామిరెడ్డి, రవిరెడ్డి, సాంబశివారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ముమ్మడి వెంకటకృష్ణారెడ్డి, తిప్పన వీరశంకరరెడ్డి, పిడుగు వెంకటశేషారెడ్డి, గంగిరెడ్డి, రాజశేఖర్ రాయల్, జంగాల శివశంకర్, నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహులు, మాధవరెడ్డి, చామా సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, కొత్తపల్లి రవి, ముస్లిం మైనారిటీ నాయకులు జాకీర్ హుస్సేన్, సత్తార్, తాజూర్ పాల్గొన్నారు.


సుండుపల్లె: ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేస్తున్న శ్రేణులు


నందలూరు: వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు


ఒంటిమిట్ట: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


సిద్దవటం: భాకరాపేట వైఎస్ఆర్ విగ్రహం వద్ద నాయకులు, కార్యకర్తలు


వీరబల్లి: వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు


ఓబులవారిపల్లెలో వైఎస్సార్‌కు వైఎస్సార్‌సీపీ నాయకుల నివాళి


చిట్వేలి: వైఎస్సార్‌కు నివాళులు అర్పిస్తున్న నాయకులు


పెనగలూరు: వైఎస్సార్ విగ్రహానికి గజమాలతో నాయకుల ఘన నివాళి

లడ్డూ వేలం రూ.1.13లక్షలు


లడ్డూ దక్కించుకున్న భక్తులు

గాలివీడు : మండల కేంద్రంలోని పావనీ సర్కిల్ గణేష్ లడ్డూ ధర రూ.1,13,000 ధర పలికింది. మంగళవారం గణేష్ నిమజ్జనం సందర్భంగా ఏర్పాటు చేసిన వేలంపాటలో లడ్డూను మంత్రి రమేష్ మిత్ర బృందం దక్కించుకున్నారు. అనంతరం భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

అన్నదానం


అన్నప్రసాదాలను వడ్డిస్తున్న ఎంపీపీ మేడా

నందలూరు : నాగిరెడ్డిపల్లిలోని కాపువీధి వద్ద ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయకుని విగ్రహం వద్ద మంగళవారం మధ్యాహ్నం మండల కో-ఆప్షన్ సభ్యులు కరీముల్లాఖాన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి పాల్గొని భక్తులకు ఆహారాన్ని వడ్డించారు. అంతకుముందు ఆయన స్వామివారికి పూజలు జరిపారు. ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలను అందజేసి శాలువాతో సత్కరించారు.

వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

లక్కిరెడ్డిపల్లి : వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని స్థానిక మూడురోడ్ల కూడలిలో వెలసిన గణనాథునికి ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు సుదర్శన్ రెడ్డికి ప్రసాదాలు అందజేసి పూలమాలతో సత్కరించారు.

వైఎస్ఆర్‌సీపీ బలోపేతానికి కృషి చేయండి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డి

నందలూరు : మండలంలో వైఎస్ఆర్‌సీపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డి పేర్కొన్నారు. నాగిరెడ్డిపల్లి పంచాయతీ అరవపల్లిలోని గొబ్బిళ్ల అక్షర స్కూల్ ఆవరణలో ముఖ్య నాయకులతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఆకేపాటి మాట్లాడుతూ నూతన గ్రామ కమిటీల ఏర్పాటుపై చర్చించారు. కమిటీల ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందరం కలసికట్టుగా కూటమి ప్రభుత్వ అరాచకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అనుదీప్, మహిళా మండల అధ్యక్షురాలు పల్లె మాధవి, ఎంపీటీసీ కసిరెడ్డి రమేష్‌రెడ్డి, గొబ్బిళ్ల త్రినాథ్, గుండు మల్లికార్జునరెడ్డి, ఆకేపాటి జగదీశ్వర్‌రెడ్డి, పల్లె గ్రీష్మంత్‌రెడ్డి, గాదిరెడ్డి నరసారెడ్డి, హస్తవరం సుబ్బరామిరెడ్డి, చొప్ప నరసింహారెడ్డి, అక్కిరెడ్డి మోహన్‌రెడ్డి, మధురాజు, బూసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, విజయుడు, షేక్ షావలీ, ఇబ్బు, అజీజ్, నవాబ్, గోల్డ్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనతో ఒరిగింది శూన్యం

రాజంపేట : సీఎం చంద్రబాబునాయుడు సోమవారం రాజంపేట పర్యటన వల్ల ఈ ప్రాంతం వాసులకు ఒరిగిందేమీలేదని జిల్లా సాధన సమితి జేఏసీ నేత పూలభాస్కర్ విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం ప్రజావేదిక, సామాజిక పెన్షన్లు పంపిణీ పేరుతో ప్రజలు ఆశలు నీరుగారించే విధంగా ఆయన పర్యటన సాగిందన్నారు. రాజంపేటను జిల్లా కేంద్రంగా చేస్తానని సీఎం ప్రకటించకపోవడం దారుణమన్నారు. అధికార దుర్వినియోగం, ప్రజాధనానికి నష్ట చేయడం తప్ప ఏమీ జరిగిందని ప్రశ్నించారు. అన్నమయ్య డ్యాం కడతామని ప్రకటించారే తప్ప నిధులు కేటాయించలేదన్నారు. ఎన్నికల సమయంలో రాజంపేటకు వచ్చిన చంద్రబాబు రాజంపేటకు చేసిన వాగ్దానాలను అమలు చేయకుండా మరిచిపోయారని ఎద్దేవా చేశారు. మెడికల్ కాలేజీ మంజూరుపై కూడా సీఎం స్పష్టత ఇవ్వలేకపోయారని ఆవేదనను తెలియజేశారు.

కొనసాగుతున్న నిమజ్జనోత్సవాలు


చిట్వేలి: మహేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న స్థానికులు


సంబేపల్లె మండలంలో..

చిట్వేలి : మండల కేంద్రమైన చిట్వేలిలో ఏర్పాటు చేసిన మూడు వినాయక విగ్రహాలను మంగళవారం ఏడవరోజు గ్రామోత్సవాలు నిర్వహించి నిమజ్జనాలు చేశారు. స్థానిక బ్రాహ్మణ వీధిలో వేమన యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఉప సర్పంచ్ ఉమా మహేశ్వర్ రెడ్డిని స్థానికులు ఘనంగా సన్మానించారు. స్టేట్ బ్యాంక్ వద్ద, గాజుల వీధిలో విగ్రహాలను కూడా నిమజ్జనానికి తరలించారు. విగ్రహాలు ఏర్పాటు చేసినప్పటి నుండి అన్ని ప్రాంతాలలో అన్నదానాలు నిర్వహించారు. ఎస్ఐ నవీన్ బాబు, సిబ్బంది బందోబస్తుతోపాటు ఎల్లమరాజు చెరువులో నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేశారు.

సంబేపల్లె : మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో కొలువైన గణనాధుల ప్రతిమలను గంగ ఒడికి తీసుకెళ్లారు. ఉదయం నుంచి ఆయా గ్రామాలలోని ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి విగ్రహాలను పురవీధులలో ఊరేగిస్తూ నిమజ్జనానికి తరలించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం నిర్వహించారు.

నేత్రదానం గొప్ప విషయం

పుల్లంపేట : పుల్లంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కంటి వైద్యులు ఓబులేశు ఆధ్వర్యంలో మంగళవారం 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కంటివైద్యులు ఓబులేశు మాట్లాడుతూ కంటిచూపు ఆరోగ్యానికి ఎంతో మేలని, కావున ప్రతి ఒక్కరూ ఆకుకూరలు తీసుకోవడం వలన కంటిచూపును నివారించుకోవచ్చన్నారు. అనంతరం పలు సూచనలు చేశారు. వ్యక్తి మృతి చెందిన తరువాత ఆరుగంటలలోపు నేత్రదానం చేయవచ్చని, నేత్రదానం చేయడం వలన మరో వ్యక్తికి కంటిచూపును అందించవచ్చన్నారు. మన కళ్ల ద్వారా మరొకరికి చూపు తెప్పించడం ఎంతో గొప్పవిషయమన్నారు. కార్యక్రమంలో మనోజ్ చంద్ర, సీహెచ్‌ఓ. రాజ, శరత్ చంద్రరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సమష్టి కృషితో పనిచేద్దాం


పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి : మండలంలోని దిన్నెపాడు గ్రామం పర్వతరెడ్డిగారిపల్లి ప్రజలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మంగళవారం మమేకమయ్యారు. ప్రజల కష్టసుఖాలను శ్రీకాంత్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. సమష్టి కృషితో పార్టీని బలోపేతం చేసుకుందామని కార్యకర్తలు, నాయకులకు సూచించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకుడు దిన్నెపాటి గజేంద్రరెడ్డికి శ్రీకాంత్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయండి

రాయచోటి జగదాంబసెంటర్ : డిసెంబర్‌లో వైజాగ్ నందు ఐదు రోజుల పాటు జరగబోయే సీఐటీయూ అఖిల భారత మహాసభలను ఆశ వర్కర్లకు సీఐటీయూ నాయకుడు ఎ.రామాంజులు పిలుపునిచ్చారు. మంగళవారం ఆశ డే సందర్భంగా పలు పీహెచ్‌సీలు సందర్శించి ఆశ కార్యకర్తలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఐటీయూ ఆశాల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేసిందన్నారు. కార్యక్రమంలో నాయకులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా గంధోత్సవం



గంధంను సమర్పిస్తున్న ముత్తవల్లి

సిద్దవటం : మండల కేంద్రమైన సిద్దవటం ఎగువపేట పత్తుమియ్యా మసీద్ నందు మంగళవారం రాత్రి పకీరుల మేళతాళాలతో గంధం మహోత్సవాన్ని ముత్తవల్లి సయ్యద్ అబ్దుల్ అజీజ్ ఖాద్రి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. మహ్మద్ ప్రవక్త (స) జన్మదినాన్ని (మిలాద్ ఉన్ నబీ), హజరత్ దుర్వేష్ షా ఖాద్రి (రహ) ఉరుసు మహోత్సవం బుధవారం నిర్వహిస్తున్నామన్నారు. అసర్ నమాజ్ తరువాత ఆసారే షరీఫ్ నందు మహ్మద్ ప్రవక్త మొహరే ముబారక్‌తోపాటు ఆయన వినియోగించిన వస్తువులు, దైవాంస సంభూతులైన మహబూబ్ సుబహానీ వారి మొహరే ముబారక్, ఆయన జీవితానికి సంబంధించిన వస్తువులు ప్రదర్శించడం జరుగుతుందని, ఈ ఉత్సవాలలో ముస్లిం సోదరులందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

మేదర సంఘం అధ్యక్షుడిగా..

రాయచోటి జగదాంబసెంటర్ : మేదర సంఘం ఎన్నికలలో జిల్లా అధ్యక్షుడిగా రాయచోటికి చెందిన గుజపినేని వెంకటేష్ స్వామి 17 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మంగళవారం రాయచోటిలో మేదర సంఘ ఎన్నికలు జరిగాయి. ఈ సంఘ ఎన్నికలలో కోశాధికారులుగా మల్లికార్జున, గుజపినేని వెంకటరమణ, కార్యదర్శిగా చిన్నవెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు.

రక్తదాన శిబిరానికి స్పందన


ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్

ఓబులవారిపల్లె : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రక్తదానం చేసిన వారిని అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు నాగినేని రమేష్‌నాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.